

వల్లంపాటి వెంకటసుబ్బయ్య

# రానున్న శిశిరం

భక్తి రంజని వినాలని రేడియో పె ను...

1977 వ వంవత్సరం....గర్ ర్....గస్టునెల....పదిహేనవతేదీ .... ఉద ం.... విలయంలో సమయం సరిగ్గా ఆరు టలు.

ఈ రోజా స్వాతంత్ర్య దినం— సుకన్య పుట్టినరోజా—

స్వాతంత్ర్యంవచ్చి ముప్పై ంవత్సరాలు....సుకన్యపుట్టి పాతిక సం: ్సరాలు ....అల్పో ఎంతకాలం....ఎంతదూ :

జైల్లోవున్న రోజుల్లో ఒక్కొక క్షణం శవజాగరణం చేసిన రాత్రిలా గడి .

ఇప్పుడు: సంవత్సరాలు కాలుగా గడచిపోతున్నాయి....

సుజలాం, సుఫలాం, మలయజ తలాం!

వందేమాతరం....

భారతమాత సుజల, సుఫల!

వీధి కుళాయివద్ద అమ్మలక్కల పోరాటం అప్పుడే రాజకీయాల స్థాయిని అం కుంది. మా వీధి కది మలయమారుత రాగం. "సుజలాం"....

"ఏమండీ కాఫీ...."

సీతవైపు చూచాను. ఓర్పు పెత్తిన సీత! అమాయకత్వం, నిష్కాపట తేమ గల మనసు ముప్పేటగా అల్లు న్న నా బ్రతుకు జడ సీత!

....తీసుకున్నాను. సీత చేసిన ఫీ సీత మనస్సులా వుంది....

వీధంట ఒక గుంపు బిచ్చగాళ్ళు వెళ్ళుతున్నారు. రాత్రి వూరిబయట—నాగరికులకు దూరంగా, నాగుపాములకు దగ్గరగా బ్రతికి-ఉదయాన్నే క్షేమంగా వూళ్ళో కొస్తున్నారు. చింపిరి తలలు, పుసికారుతున్న కళ్ళు, ఎముకల గూళ్ళలా వున్నారు-భావి భారత పౌరులు. "సుఫలాం"

"ఈరోజు ఏంచేయమంటారు?" ప్రశ్నించింది సీత.

"ఎందుకు?"

"అమ్మా పట్టెడన్నంపెట్టు తల్లీ"—చంకలో ఏణ్నర్థం పిల్లాడితో—ఒక భారత మాత నిలబడివుంది.

"వందేమాతరం. వందేమాతరం. వందే మాతరం."

సీత ఒక దోసెడు బియ్యంవేసి వచ్చి, "చెప్పండి" అన్నది.

"ఏమీవద్దు."

"ఇవాళ...."

"అందుకే వద్దంటున్నాను."

సీత కళ్ళలో ఆశ్చర్యం!....

"శ్రీశైల మల్లికార్జున విభో తవ సుప్రభాతం" రేడియోలో బృందగానం.

క్షణం తటపటాయించి సీత వెళ్ళిపోయింది.

శ్రీశైల మల్లికార్జునుడు నిద్రలేవటమే లేదు....

కానీ సుకన్య లేచింది....ఇంకా నిద్రవదలని కళ్ళతో. ఇంకా నిద్రలేవని మల్లికార్జునుణ్ణి యీర్ష్యగా చూస్తూ మత్తుగా మేడ మెట్లు దిగుతోంది.

"అప్పుడే నిద్రలేచావా తల్లీ?"

"హాఁను నాన్నా. హిప్పుడే లేచాను" సుకన్య గొంతులో ఆవులింతా, నిద్రా లలం ప్రాలు పోసుకున్నాయి.

పేపరు కుర్రాడు విసిరిన పేపరు ముంగిట తేమలో పడింది.

అందుకున్నాను....

"మీ కాలేజీలు ఎప్పుడు తెరుస్తారట."

"స్ట్రయికు పూర్తి కావాలిగా."

"అదెప్పుడు పూర్తవుతుంది."

"ఏమో!"

"అసలీ వల్లకాటి స్ట్రయిక్ ఎందు కఘోరిస్తున్నారు?"

"చాలా డిమాండ్స్ వున్నాయి నాన్నా."

"అసలు మీరు చదువుకోవటానికి వెళ్తున్నారా-లేక...."

"నేను యిప్పుడు కూడా శ్రద్ధగానే చదువుకుంటున్నాను నాన్నా."

అకస్మాత్తుగా నాకు సుకన్య అమాయకంగా అబద్ధాలాడుతున్న పాపాయిలా కని

